విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 25 నవంబర్ 2024 పేజీలు :5 వేల : 5.00


## చెవులు రిక్కించి వినండి

### ప్రపంచంలో ఏ శక్తి ఆర్టికల్ 370ని మళ్లీ తీసుకురాలేదు: ప్రధాని మోడీ




**మనవార్త** ఆర్టికల్ 370 పునరుద్ధరణపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలారా చెవులు రిక్కించి వినండి.. ప్రపంచంలో ఏ శక్తి ఆర్టికల్ 370ని మళ్లీ తిరిగి తీసుకురాలేదని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.భారత దేశంలో ఒకే రాజ్యాంగం ఉందని.. అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అవమానించాలని చూసిందని.. దేశంలో రెండు రాజ్యాంగాలు ఉండాలన్న కాంగ్రెస్, విపక్షాల కుట్రలను ప్రజలను తిప్పికొట్టారన్నారు. మహారాష్ట్ర పొరుగు రాష్ట్రాలైనా కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని.. అందుకే కాంగ్రెస్‌కు జనం ఇక్కడ ఓటు వేయలేదని విమర్శించారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొచ్చి ప్రచారం చేసిన ప్రజల నమ్మలేదని దుయ్యబట్టారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పరాన్న జీవిగా మారిందని.. ఏపీ, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, హర్యానాతో పాటు ఇప్పుడు మహారాష్ట్రలో కాంగ్రెస్ ఖాతా అయ్యిందని ఎద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్ విభజనవాద రాజకీయాలు విఫలం అయ్యాయని అన్నారు. రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి స్థానమే లేదని.. కేవలం ఓట్ల కోసమే కాంగ్రెస్ వక్ఫ్ చట్టం తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరాఠాల ఆరాధ్య దైవం వీర సావర్కర్?ను కూడా కాంగ్రెస్ అవమానించిందని ఫైర్ అయ్యారు. మహారాష్ట్రలో విభజనవాదులు ఘోర పరాజయం పాలయ్యారని.. కుటుంబ రాజకీయాలు ఓడిపోయాయని ఇండియా కూటమిపై విమర్శలు గుప్పించారు. విభజిత రాజకీయాలు, కుట్రలు, అవినీతికి పాల్పడేవారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోడీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

## వరంగల్ భద్రకాళి చెరువు ఖాళీ

### చెరువులో పూడికతీతకు నిర్ణయించిన ప్రభుత్వం




**మనవార్త** వారం రోజుల కిందటి వరకు నీటితో కళకళలాడిన వరంగల్ భద్రకాళి చెరువు ప్రస్తుతం బండలు, బంండ్లతో దర్శనమిస్తోంది. వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువులో పూడికతీత పనులు మొదలుపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించడంతో నీళ్లను కిందకు వదిలేశారు. దీంతో చెరువులో ప్రస్తుతం నడుములోతు బురద మిగిలింది. మరో నాలుగైదు రోజుల్లో బురద ఎండిపోయే అవకాశం ఉండడంతో ఆ తర్వాత పూడికతీత పనులు మొదలుపెట్టేందుకు ఇరిగేషన్ ఆఫీసర్లు సిద్ధమవుతున్నారు. 382 ఎకరాల్లో భద్రకాళి చెరువు...గ్రేటర్ సిటీలో హనుమకొండ, వరంగల్ నగరాల మధ్య వారధిగా ఉండే భద్రకాళి చెరువు సుమారు 382 ఎకరాల్లో విస్తరించి ఉంది. గతంలో పంటల సాగు కోసం ఈ చెరువులోని నీటినే వినియోగించేవారు. ఆ తర్వాత 1985 వేసవిలో నగర ప్రజలకు మంచినీటిని అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ చెరువును రిజర్వాయర్‌గా మార్చారు. కాకతీయ కెనాల్ ద్వారా వచ్చే నీటిని ఈ చెరువులోకి పంపింగ్ చేస్తూ 1994 నుంచి నగరంలోని సుమారు 4 లక్షల మందికి మంచినీటిని అందిస్తున్నారు. అనంతరం దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా ధర్మసాగర్ చెరువులోకి గోదావరి జలాలు వస్తుండడంతో వాటిని నగర ప్రజల మంచినీటిగా వాడుతున్నారు. దీంతో ఐదారేళ్లుగా భద్రకాళి చెరువు అలానే ఉండిపోయింది. ఈ చెరువులో నిన్న మొన్నటి వరకు 140 నుంచి 150 మిలియన్ క్యూబిక్ ఫీట్ల మేర నీరు నిల్వ ఉంది. చెరువులో పెద్ద ఎత్తున అడవి తుంగ, వ్యర్థాలు చేరడంతో నీటి పైభాగం మొత్తం పచ్చదనంతో కనిపించింది. యాభై ఏండ్ల తర్వాత పూడికతీత పనులు...భద్రకాళి చెరువు పూడికతీత పనులు యాభై ఏండ్ల తర్వాత చేపడుతున్నట్లు ఆఫీసర్లు తెలిపారు. భద్రకాళి ఆలయం చుట్టూరా మాఢవీధులు, రాజగోపురాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో చెరువు పూడిక పరిస్థితిని స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు.. నవంబర్ మొదటి వారంలో వరంగల్‌కు వచ్చిన ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పలువురితో చర్చించిన అనంతరం పనిలో పనిగా చెరువు పూడికతీత పనులు సైతం చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అంతటితో ఆగకుండా పనులు రాబోయే మూడు, నాలుగు రోజుల్లోనే ప్రారంభించాలని చెప్పడంతో ఇరిగేషన్ ఆఫీసర్లు భద్రకాళి చెరువును ఖాళీ చేయడంపై దృష్టి పెట్టారు.

## నా ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడ్త: సీఎం రేవంత్‌రెడ్డి




**మనవార్త** కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మాసిటీ కాదని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. అక్కడ ఏర్పాటు చేస్తున్నది ఇండస్ట్రియల్ కారిడార్ అని స్పష్టం చేశారు. లగచర్ల ఘటనలో కుట్రచేసిన వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమన్నారు. అదే సమయంలో అమాయక రైతులపై కేసుల విషయంలో పరిశీలిస్తామని చెప్పారు. లగచర్ల ఘటనపై సెక్రటేరియెట్‌లో సీఎంను కలిసి కమ్యూనిస్టు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కాలుష్యరహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని తెలిపారు. "కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత. సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడ్త' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తామని తెలిపారు. కొడంగల్ లో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని వివరించారు. సీఎంను కలిసినవారిలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కమ్యూనిస్టు నేతలు పశ్యపద్మ, రమ, ఎస్ఎల్ పద్మ, జానకి రాములు, గాదగోని రవి, ఎస్. వీరయ్య, జి. నాగయ్య తదితరులు ఉన్నారు.

## ముగ్గురి ప్రాణాలు తీసిన గూగుల్ మ్యాప్స్



**మనవార్త** గూగుల్ మ్యాప్స్ ను నమ్మి నదిలో పడి ముగ్గురు దుర్మరణం పాలైన ఘటన ఉత్తరప్రదేశ్ లో చోటు చేసుకుంది. గూగుల్ మ్యాప్స్ ను గుడ్డిగా నమ్మడం ప్రాణాలకు ముప్పు అని మరోసారి నిరూపణ అయ్యింది. యూపీలోని బరేలీలో ఓ ఫ్యామిలీ గూగుల్ మ్యాప్స్ ఆధారంగా కారులో ప్రయాణిస్తున్నారు. తీవ్ర పొగమంచు కారణంగా జీపీఎస్ నే ప్రమాణికంగా ఉపయోగిస్తూ ప్రయాణాన్ని కొనసాగించారు. జీసీఎస్ నిర్మాణంలో ఉన్న వంతెన మీదికి చూపించడంతో దానినే అనుసరిస్తు వెళుతుండగా..కారు నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం కాగా.. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారించారు. గూగుల్ మ్యాప్స్‌ను అనుసరించడం కారణంగానే ప్రాణాలు కోల్పోయినట్లు ఓ పోలీస్ అధికారి తెలిపాడు.

## పెట్రోల్ పోసుకున్న రైతు దంపతులు



**మనవార్త** ఐకేపీ కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం బాగాలేదని మిల్లర్లు దిగుమతి చేసుకోకుండా వెనక్కి పంపడంతో మనస్తాపం చెందిన రైతు దంపతులు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామ ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద చోటుచేసుకున్నది. మద్దిరాల మండలం చౌళ్లతండాకు చెందిన గుగులోతు కీమానాయక్ తాను పండించిన ధాన్యాన్ని అన్నారంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాడు. నిర్వాహకులు తేమ శాతం చూసి కాంటా వేసి మరో ముగ్గురు రైతుల ధాన్యంతో కలిపి లారీలో కోదాడలోని వెంకటరమణ రైస్ మిల్లుకు ఈ నెల 17న పంపించారు. తాలు అధికంగా ఉన్నదని సదరు మిల్లు యాజమాన్యం దిగుమతి చేసుకోలేదు.రైతులు వెళ్లి మాట్లాడగా క్వింటాకు 7 కిలోల తరుగు తీస్తేనే దిగుమతి చేసుకుంటామని చెప్పారు. అందుకు రైతులు ఒప్పుకోలేదు. దీంతో మిల్లర్లు శనివారం ధాన్యాన్ని వెనక్కి పంపించగా మనస్తాపానికి గురైన రైతు కీమానాయక్, అతని భార్య పున్నమ్మ అన్నారంలోని కొనుగోలు కేంద్రం వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. అక్కడే ఉన్న రైతులు పెట్రోల్ బాటిల్ లాక్కోవడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ దయానందం కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ధాన్యం లారీని మరో మిల్లుకు పంపిస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రం ఏజెన్సీని తొలగించి ఆ బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తున్నట్టు తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పార్కు స్థలం ఆక్రమణ

### కూల్చివేసిన అధికారులు



**మనవార్త** వివాదాస్పద పార్కు స్థలంలో నిర్మించిన ప్రహరి నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేసిన గంటల వ్యవధిలోనే అక్రమార్కులు మందీమార్బలంతో మళ్లీ ఫెన్సింగ్ వేశారు. అడ్డుకోబోయిన సంక్షేమ సంఘం ప్రతినిధులపై సిబ్బందితో కలిసి దాడికి యత్నించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 105లో ఉన్న సిద్ధివినాయకనగర్‌లో 1080 గజాల పార్కు స్థలం ఉన్నది. బాలానగర్-నర్సాపూర్ ప్రధాన రహదారికి అతి సమీపంలో ఉండటంతో రూ. 6 నుంచి 8 కోట్ల వరకు దీని ధర పలుకుతుంది. ఇటీవల సిద్ధివినాయకనగర్ ఓనర్స్ అసోసియేషన్‌కు అనుకూలంగా కోర్టు తీర్పు వెలువరించింది. దీంతో అసోసియేషన్ ప్రతినిధులు కోర్టు ఆర్డర్ ప్రతులను గాజులరామారం సర్కిల్ అధికారులకు అందజేసి చర్యలు తీసుకోవాలని కోరింది. దీంతో శనివారం ఉదయం గాజులరామారం సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పార్కు స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీతోపాటు లోపల నిర్మించిన రెండు గదులను నేల మట్టం చేశారు. అయితే ఇది ఎంతమాత్రం జీర్ణించుకోలేని ట్రాన్స్‌పోర్ట్ సంస్థ యజమానులు జితేంద్ర, యుగేంద్ర తమ సిబ్బందితో కలిసి సదరు పార్కుస్థలం చుట్టూ కర్రలతో ఫెన్సింగ్ వేస్తుండటంతో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు అడ్డుకున్నారు. దీంతో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులపై వారు తమ సిబ్బందితో దౌర్జన్యానికి దిగడంతోపాటు దాడికి యత్నించడంతో అసోసియేషన్ ప్రతినిధులు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని కాపాడటంతోపాటు తమపై దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై సీఐ భరత్‌కుమార్‌ను వివరణ కోరగా.. సిద్ధివినాయకనగర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జరిగిన ఘటనపై

## సుజాతనగర్ఎస్సై మాలోత్ రమాదేవికి ఆహ్వాన శుభాకాంక్షలు తెలిపిన మాదిగ ఐక్యవేదిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 24 (మన వార్తా ప్రతినిధి)**
సుజాతనగర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మాలోత్ రమాదేవిని సుజాతనగర్ మండల మాదిగ ఐక్యవేదిక నాయకులు ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో ఆహ్వాన శుభాకాంక్షలు తెలిపారు "ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా తమ విధుల సేవ ను అన్ని వర్గాల ప్రజలకు అందించాలని, ఆ విధంగా తాము ఆకాంక్షిస్తున్నామని ఎస్సైకి తెలిపారు, స్థానిక సమస్యలపై తాము అనుసరిస్తున్న విధానాలను ఎస్సైకి వివరించారు, ఎస్సై స్పందిస్తూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సంఘం నాయకులు మరియు ప్రజలు మా పోలీస్ స్టేషన్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ఐక్యవేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్, కార్యదర్శి గుండేటి వెంకట రాములు, సహాయ కార్యదర్శులు తడికమల్ల దిలీప్, కేసు పాక వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న ,మురిపిటి రాములు, గుండేటి పెద్ద రాములు, సిరిగిరి మురళి ,కాకటి బాబు"" ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, గుండేటి గోపయ్య, కొండ్రు వెంకటేశ్వర్లు" మండల నాయకులు మురిపిటి గణేష్, గంగపురి వెంకటేశ్వర్లు, మురిపిటి కన్నయ్య, గుండేటి బాలకృష్ణ ,గద్దల దుర్గారావు, మురిపిటి ముత్తేష్ ,కాకటి నరసింహారావు, తాళ్లూరు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ, నవంబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన కీసరి దేవమ్మ పుప్పాల గంగాధర్, గిన్నెల రవికుమార్ బాశెట్టి వేణుగోపాల్ గార్ల కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,వెంగళ శ్రీకాంత్ గౌడ్,మహేష్,రవి,శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు

## ఎల్కతుర్తిలో నిరసనకు పిలుపునిచ్చిన బిజెపి పార్టీ



**– డిసెంబర్ 1న నిరసనకు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి పిలుపునిచ్చారు...**

**ఎల్కతుర్తి నవంబర్ 24 ( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )**
ఎల్కతుర్తిలో నిరసనకు పిలుపునిచ్చిన బిజెపి పార్టీఎల్కతుర్తిలో నిరసనకు పిలుపునిచ్చిన బిజెపి పార్టీఈరోజు ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ కార్యదర్శి మాచర్ల కుమార్ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలలో బూత్ కమిటీల వేయడం జరుగుతుంది అని అన్నారు.అందుకు శక్తి కేంద్రానికి ఒక్కరి చొప్పున ఎలక్షన్ ఇంచార్జీలను నియమించడం జరిగింది అని అన్నారు, ప్రతి బూత్ లో వంద సభ్యత్వాలు పూర్తి చేయాలని వంద సభ్యత్వాలు పూర్తి చేసిన బూతులు మాత్రమే బూతు కమిటీ వేయడానికి అర్హత సాదిస్తాయని అట్టి బూతులు మాత్రమే కమిటీలు వేయడం జరుగుతుంది అని అన్నారు.ప్రతి ఒక్క బీజేపీ పార్టీ కార్యకర్త తన రిఫరల్ కోడులో వంద సభ్యత్వాలు పూర్తి చేయాలని అలా పూర్తి చేసిన వారికి మాత్రమే పార్టీలో క్రియాశీల సభ్యత్వం ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు,, అదేవిధంగా రాష్ట ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట పార్టీ పిలుపు మేరకు డిసెంబర్ 1 వ తారీకు రోజున ఎల్కతుర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో బైకు ర్యాలీ తీయడం జరుగుతుంది, అట్టి బైకు ర్యాలీలో ప్రతి ఒక్క కార్యకర్త తప్పకుండా పాల్గొనాలని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కుడితాడు చిరంజీవి కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అడేపు శ్రీవర్ధన్, పల్లెపాటి మధుకర్, అరేపల్లి వినోద్, మంతుర్తీ శ్రీకాంత్, అంబిరు శ్రీనివాస్, పోలు కొటేశ్వర్, నాంపల్లి అశోక్, సింగనవేణ రాజు, చిర్ర శ్రీను, బిజెపి పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన వజ్రోత్సవాలలో సాంస్కృతిక సారధి ప్రదర్శన



**శంకరపట్నం:నవంబర్ 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి.. ప్రజా పాలన ఏడాది కాలంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు 6 గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేల సత్పతి.. ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్.. పర్యవేక్షణలో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బిఎస్ఎన్ఎల్,తపాల కేంద్రాల ప్రధాన కూడల్లలో మరియు గుంటూరుపల్లి,చెల్మెడ ఆస్పత్రి కమాన్ వద్ద సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, గృహజ్యోతి ఉచిత కరెంటు,గృహలక్ష్మి సబ్సిడీ ద్వారా గ్యాస్,మహాలక్ష్మి పథక%శీ% ఉచిత బస్సు ప్రయాణం,50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పన,రెసిడెన్షియల్ స్కూల్లో మెరుగుపరచడం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం తదితర పథకాలపై పాటల ద్వారా వివరిస్తూ.. అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కళాకారులు దుర్గ%శీ% మురళి,ఓల్లాల వాణి, పొద్దుపొడుపు శంకర్, కైరి తిరుపతి గౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీపటేల్,పంతంగి అర్చన,చిలుమల రాదా,గసికటి సంధ్య,కంసాని ఉదయ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ సేవ సమితి ఒడి బియ్యం అన్నప్రసాద వితరణ



**–పాల్గొన్న జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**జగిత్యాల ,నవంబర్ 24 (మనవార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని,గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో, కనకదుర్గ సేవ సమితి నిర్వాహకులు శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి వచ్చిన ఓడి బియ్యం ఈరోజు వంట చేసి వన భోజనాలు ఏర్పాటు చేశారు.ఉదయం తౌటు రామచంద్రం,శ్రీదేవి దంపతులు, మరియు భక్తులు,సత్సంగ్ సభ్యులు సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేసారు. పండితులు కార్తీక్ అయ్యవారు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహా హారతి సమర్పించి, మహా అన్న ప్రసాదం అందించారు దాదాపు 2000 మంది భక్తులు అన్నప్రసాద వితరణ లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుగ్గిల నాగభూషణం, గుగ్గిల రాము, కనకదుర్గ సేవ సమితి సభ్యులు భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పసుపులేటిని సన్మానించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 24 (మన వార్తా ప్రతినిధి)**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, టీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు పసుపులేటి నాసరయ్యను శాలువాతో సత్కరించారు.ఫోరం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన పసుపులేటి ఆదివారం ఉదయం ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాసరయ్యను ఎంపీ రవిచంద్ర మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల గాంధీ, తోట రామారావు,శీలంశెట్టి వీరభద్రం,గుండ్లపల్లి శేషగిరిరావు,తోట వీరభద్రం, పగడాల నరేందర్,ఉద్యమకారుడు తక్కళ్లపల్లి అశోక్ రావు తదితరులతో కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఇల్లెందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 24 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య (70) మృతి చెందారు.కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన.. హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఊకే అబ్బయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సీపీఐ నుంచి రెండు సార్లు, టీడీపీ నుంచి ఒకసారి ఎమ్మెల్యే గా గెలుపొందారు. 1983లో బూర్గంపాడు నుంచి, 1994, 2009 లో ఇల్లందు నుంచి ప్రాతినిథ్యం వహించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డక బీఆర్ఎస్ పార్టీలో చేరి, ఇల్లందు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2018లో ఇల్లందు నుంచి టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఊకే అబ్బయ్య మృతితో ఇల్లందు నియోజకవర్గంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## రాష్ట ప్రభుత్వంపై విమర్శలు ఆపి బండి సంజయ్



**గంభీరావుపేట నవంబర్ 24 మనవార్త ప్రతినిధి**
కేంద్రం నుంచి అభివృద్ధి నిధులు తీసుకురావాలిమండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఈరోజు గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ చౌక వారు విమర్శలు ఆపి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి తన పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు నిన్నటి రోజున బండి సంజయ్ గంభీరావుపేట మండల పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు గంభీరావుపేట మల్లారెడ్డి పేట గ్రామాల మధ్య నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో ప్రభుత్వం వాటా 40 శాతం ఉందా లేదా అదేవిధంగా కోరుట్ల పేట గ్రామం నుంచి లింగన్నపేట గ్రామం వరకు వేసిన డబల్ రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం ఉందా లేదా బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు .అదేవిధంగా బండి సంజయ్ ఆరు గ్యారెంటీ ల గురించి ప్రస్తావిస్తే నవ్వాలో ఏడువాల్లో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని గత 11 మాసాల క్రితం రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలన్నీ నెరవేర్చుతూ ప్రజల ఆశీర్వాదాలతో ముందుకెళ్తున్నటువంటి తరుణం లోపట జీర్ణించుకోలేని బండి సంజయ్ హామీల మీద మాట్లాడడం హాస్యాస్పదమని ఇచ్చిన హామీలలో మొట్టమొదటగా తెలంగాణ ఆడపడుచుల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అదే విధంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు అవసరమైనటువంటి గ్యాస్ ధరలు అమాంతం 1200 కు చేర్చితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ప్రతి ఆడపడుచుకి కేవలం 500 కే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అందిస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి గృహానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించినటువంటి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వతంత్ర భారత దేశంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా తెలంగాణ రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అదేవిధంగా కేవలం 11 మాసాల కాలంలో

## అచ్చంపేట నియోజకవర్గంలో మిషన్ భగీరథ త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి



**నవంబర్ 24మన వార్తా ప్రతినిధి**
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచించారు.అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మిషన్ భగీరథ డిఈ, మున్సిపల్ ఏఈ , కౌన్సిలర్లతోకలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.అచ్చంపేట నియోజకవర్గానికి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని పట్టణంలో ఇతర మండలాల్లో గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా సరఫరా చేయాలి ... మిషన్ భగీరథ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పట్టణంలో ఆయా కాలనీలకు ఎప్పటికప్పుడు నీటి సరఫరా చేయాలి.లీకేజీలు పైప్ లైన్ల మరమ్మతులు మొదలైన పనులను త్వరగాను పూర్తి చేయాలని మిషన్ భగీరథ అధికారులకు మున్సిపల్ అధికారులకు సూచించారు నియోజకవర్గంలో తాగునీటి సరఫరా లో ఎక్కడైనా సమస్య ఏర్పడితే తమ దృష్టికి తీసుకురా తీసుకొచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని ఈ అధికారులు కోరుచున్నాముపట్టణంలో తాగునీటి సమస్యను తలెత్తకుండా సత్వరమే మిషన్ భగీరథ మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు టౌన్ అధ్యక్షులు రఘురాం కౌన్సిలర్ వెంకటేష్,రాఘవులు,ఖాదర్ , కపిలవాయి శేఖర్, వాటర్ మన్ లు పాల్గొన్నారు

## జ్యువెలరీ షాప్ ప్రారంభించిన ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు



**కరీంనగర్ ,నవంబర్ 24 (మన వార్త ప్రతినిధి సాకేత)**
కరీంనగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వర్ష జ్యూవెలరీ షాప్ ను రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదివారం రోజున ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్యే మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా PRTUTS ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు



**జగిత్యాల,నవంబర్ 24 (మన వార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని వాల్గొండ పవిత్ర గోదావరి నదిలో మహిళా ఉపాధ్యాయులు కార్తీక మాసం దీపాలు వదిలి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులకు దీప దానం చేశారు. తదనంతరం ఉపాధ్యయులందరు సామూహిక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో **PRTUTS** జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరావు, అమర్ నాథ్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ, శ్రీనివాస్, లక్కడి శ్రీనివాస్రెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మన్న, సురేఖ, జమునా రాణి, శశికళ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిత, చందన, శ్రీదేవి పద్మ విద్యాదేవి, మల్లాపూర్ మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్, కోరుట్ల మండల ప్రధాన కార్యదర్శి జక్కుల నవీన్ కుమార్, రాష్ట్ర,జిల్లా,మండల బాధ్యులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలసిన మైనార్టీ గురుకుల రాష్ట్రనాయకులు



**వేములవాడ, నవంబర్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):** పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని కలిసిన తెలంగాణ మైనార్టీ గురుకుల కార్యవర్గం. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల 317 జీవో త్వరత గతిన నిర్ణయం నిర్ణయం తీసుకుని ఈ జీవో వల్ల నష్టపోతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకి న్యాయం చేయాల్సిందిగా విన్నవించారు. ఇప్పటికే సబ్ కమిటీ నివేదిక అందించింది. కావున ప్రభుత్వం త్వరలో సమస్య పరిష్కరించవలసిందిగా కోరడమైనది. దీనితో పాటుగా రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో పాఠశాలల సమయం వల్ల అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు సతమతమవుతుండడంతో పాఠశాలల సమయం ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల 30 నిమిషాల వరకు పాత టైం టేబుల్ ని కొనసాగించవలసిందిగా కోరడం జరిగింది. విద్యార్థులు సాయంత్రం వేళల్లో ఈ టైం టేబుల్ వల్ల చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించడం జరిగింది. పై విషయాలపై ప్రభుత్వ విప్ గారు స్పందిస్తూ ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ మైనార్టీ గురుకుల అధ్యక్షుడు మాలోతు శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పోతు సతీష్, కోశాధికారి వట్టిమల్ల పూర్ణచందర్. తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షునిగా కనకం కర్ణాకర్



**శంకరపట్నం: నవంబర్ 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముత్తారం నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా కనకం కర్ణాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం శంకరపట్నం మండల అధ్యక్షుడు ఎల్కపెల్లి సుధీర్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ ఆదేశాల మేరకు.. కమిటీని నియమించినట్లు సుధీర్ తెలిపారు. ఉపాధ్యక్షులు కనకం ఆదిత్య, షేక్ ఫారూఖ్, ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, కోశాధికారి కనకం ప్రదీప్, సహాయ కార్యదర్శి కనకం మహేష్ నెలవేణి ఆదిత్య,కార్యవర్గ సభ్యులు మనీష్ అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి ,నవంబర్ 24 (ప్రతినిధి రమేష్ )** కూకట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో యం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా అల్లాపూర్ డివిజన్ కు చెందిన ఈ . సాయి రామ్ కి సి. యం. రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 75,000 / - మరియు కె. పి. హెచ్.బి. డివిజన్ కు చెందిన సిహెచ్ నాగేశ్వర రావు రూ. 1,50,000 / - చెక్కును అందచేశారు.

## ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కొత్తపెల్లి విద్యార్థి ఎంపిక



**గంభీరావుపేట నవంబర్ 24 మన వార్త ప్రతినిధి** నవంబర్ 7 నుండి 9 వరకు అండర్ 14 ఇయర్స్ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నిర్వహించడం జరిగింది. దీనిలో ఏ ప్రణతి నైన్త్ క్లాస్ జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల విద్యార్థిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున హ్యాండ్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి మరియు కోచ్ భాను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు నవంబర్ 23 నుండి 30 తారీఖు వరకు మహాసముందు దుర్గ్ చతిస్గడ్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థిని ఏ ప్రణతి పాల్గొననుంది. దీనికిగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామారావు సార్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీలకు సెలెక్ట్ కావడం అనేది పాఠశాలకు మరియు విద్యార్థినికి గ్రామానికి మంచి పేరును తీసుకొస్తుందని కొనియాడడం జరిగింది. జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ ప్రజలు విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేకంగా హ్యాండ్ బాల్ పోటీలకు శిక్షణ ఇస్తున్నటువంటి పిడి భాను సెలెక్ట్ కాబడిన విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఇలాంటి అవకాశాలు మరిన్ని తీసుకురావాలని కోరడం జరిగింది. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల ఎస్జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ సార్ విద్యార్థినిని అభినందించి రాజన్న సిరిసిల్ల జిల్లా పేరు తీసుకురావాలని కోరడం జరిగింది.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం



**జగిత్యాల, నవంబర్ 24 (మన వార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల జిల్లా కేంద్రంలో తహసిల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విగ్రహ ధ్వంసం పై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## నూతన కుట్టు మిషన్ల షాప్ ప్రారంభోత్సవం చేసిన బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు



**-వనమా రాఘవేందర్ రావు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 24 ( మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ బి ఆర్ ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల గారు నవభారత్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి మంజునాథ్ కుట్టుమిషన్ల వ్యాపారాన్ని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భూక్య వీరు నాయక్ ఏనుగుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి ఇతర బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంబించిన కొత్తగూడెం ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 24 (మన వార్త ప్రతినిధి )** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు చేతుల మీదుగా ప్రారంబించటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, అలాగే రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొవాలని అధికారులకు ఆదేశాలు జారిచేసినారు, ఈ సందర్భంగ సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని తెలియజేసారు, తప్పకుండా నిబందనల ప్రకారం ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నే ప్రభుత్వ మద్దతు ధర వర్తిసుందని రైతులకు తెలియజేసారు,అలాగే ప్రభుత్వ మద్దతు దర ఏగ్రేడ్ కు రూ. 2320/- అలాగే " %ఏ%గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ. 2300/- లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/- క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో ఏవోనర్మద, డి టీ నాగరాజు, వెంకటేశ్వరరావు, సిపిఐపార్టీ జిల్లా కార్యధర్శి షాభీర్ పాషా, సొసైటి డైరెక్టర్ బండి అమృతరావు, పోటు వెంకటేశ్వర రావు, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, భవాని రైస్ మిల్లు యజమాని కొండూరు రాజేంద్రప్రసాద్(పండు), సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు భూక్యా దాస్రు, కుమారి రవిందర, హమాలీ మేస్త్రి, రైతులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొల్లూరు గ్రామం టీం సెలెక్ట్ కావడం సంతోషకరమని



**-కొల్గుర్ మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి ...**

**గజ్వేల్ నవంబర్ 24,( మన వార్త ప్రతినిధి జీ మురళి)** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొల్లూరు గ్రామం టీం సెలెక్ట్ కావడం సంతోషకరమని కొల్గుర్ మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి అన్నారు ఈ సందర్భంగా ఇష మహొత్సవ డిస్ట్రిక్ట్ 1%స్ట్% ప్లేస్ వచ్చిన కొల్గురు వాలీ బాల్ టీం, కు గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి వారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందులో భాగంగా కోల్గూర్ గ్రామానికి చెందిన యువకులు విన్ అవడం జరిగింది మరియు నెక్స్ట్ డిసెంబర్ 01-12-2024 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొల్లూరు గ్రామం టీం సెలెక్ట్ కావడం జరిగింది ఫస్ట్ ప్రైజ్ అండ్ మనీ ప్రైస్ కూడా గెలుచుకోవడం జరిగింది రాష్ట్రస్థాయిలో గెలిచిన వారు నేషనల్ స్థాయికి తీసుకువెళ్లడం జరుగుతుంది నేషనల్ స్థాయిలో గెలిచిన వారికి 5 లక్షల మనీప్రైస్ ఉంటుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉప సర్పంచ్ గొల్ల స్వామి, సత్తయ్య గౌడ్, బైరయ్య, రాములు, పురం ఆంజనేయులు, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ..



**జమ్మికుంట, నవంబర్ 24( మన వార్త):** డిసెంబర్ ఒకటిన హైదరాబాద్ లో జరగబోయే మాలల సింహగర్జన పోస్టర్ ను తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల (మైదానం) ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాలల సింహ గర్జన సభ స్టేట్ కో చైర్మన్ తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని మాలలు అందరూ ప్రతి ఇంటి నుంచి కదిలి వెళ్లి డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. గత 30 ఏళ్లుగా మాలలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అతి తక్కువ జనాభా ఉన్నారని చేస్తున్న ప్రచారాన్ని అబద్ధమని నిరూపిస్తూ మాల మరియు మాల అనుబంధ కులాల సభ్యులందరూ హైదరాబాద్ లో మాలజన జాతరను తలపించేలా హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తూ మాలల ఐక్యతను 30 లక్షల జనాభాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తూ తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు. కావున సభకు మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కోడం సుధాకర్, ఎలబద్రి రాజమౌళి, తలగంప రాములు, పానుగంటి యాదగిరి, న్యాత ఆనంద్ ,మాదాసు మొగిలి , జాన్ వెస్లీ , రామ్ రాజబాబు,సుంకరి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, కర్నే నర్సయ్య, భోగం చిరంజీవి, తాడం దిలీప్, నరేందర్, ఎలబద్రి సమ్మయ్య, పోతుల ఎల్లయ్య హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల నుంచి మాల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పట్టణ కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలను సిసిఐ ఆధ్వర్యంలో నిరంతరం పత్తి కొనుగోలు చేయాలి



**గజ్వేల్ నవంబర్ 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మర్కంటి ఏగొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు ఎరుపుల వెంకటరమణ, గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతుల నుండి పత్తి సేకరించి కనీసం మద్దతు ధర చెల్లించాలని ఎన్ని నిబంధనలు ఉన్నా వాటిని పక్కన పెట్టి వారాంతపు సెలవులు ఉన్నాయని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు సెలవు లేకుండా నిరంతర కొనుగోలు చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తూ ఉన్నాం. రైతులు సెలవు తీసుకుంటే రైతు సంక్షోభం ఎంత దారుణంగా ఉంటుందో అని వాపోయారు వారాంతం సెలవుల తోటి చెలగాటం ఆడటమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది మార్కెట్ యార్డులో ప్రైవేటు వ్యక్తులు లేకుండా మొత్తం సీసీఐ (ప్రభుత్వం) కొనుగోలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం దళారుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి రైతే రాజు లక్ష్యంగా పనిచేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని యెడల మార్కెట్ కొనుగోలో యార్డులో రైతుల పక్షాన ధర్నా నిర్వహించడానికి కూడా వెనుకడమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తునాం గత బిఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్ లో కాటన్ మార్కెట్ నిర్మాణం పనులను ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేయడం జరిగింది ముఖ్యమంత్రిగా ఇక్కడి నుంచి ఉన్న కాటన్ మార్కెట్ ను పూర్తి చేయడంలో విఫలమై కెసిఆర్ హరీష్ రావు విఫలమయ్యారు ఆనాడు మార్కెట్ పనులను పూర్తి చేసి ఉంటే రైతులకు దుస్థితి దాపురించింది కాదు దళారి వ్యవస్థను ప్రోత్సహిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్తారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు నాయిని సందీప్, నరసింహ ముదిరాజ్, చెప్యాల వెంకట్ రెడ్డి, మైస విజయ్ పట్టణ ప్రధాన కార్యదర్శి అయిల మహేందర్, మంద వెంకట్, మహిళా మోర్చా నాయకురాలు చిల్వేరి కుంకుమ రాణి, మంతురి మమత, భక్త మాల, బిజెపి నాయకులు హరి కుమార్, రోహిత్, సందిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాము కుంట్ల సాయి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**నవంబర్ 24 మన వార్త ప్రతినిధి** డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొండారెడ్డిపల్లి గ్రామవాసి పాముకుంట సాయి రెడ్డి ముఖ్యమంత్రి కుటుంబం వేధింపులు తాళలేక సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి కల్వకుర్తి గవర్నమెంట్ హాస్పిటల్ లో మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. సాయి రెడ్డి ఆత్మహత్య. ముమ్మాటి రేవంత్ కుటుంబం చేసిన హత్యగా భావించి ఎఫ్ ఐ ఆర్ లో వాళ్ల పేర్లు చేర్చి సమగ్ర విచారణ జరిపి అత్తకు ప్రేరేపించినటువంటి నాయకులను ఎంతటి వారినైనా వదిలి పెట్టొద్దని డిమాండ్ చేయడం జరిగింది సీఎం సొంత ఊర్లో ఈ విధంగా అరాచకం నడుస్తుంటే . రాష్ట్రమంతా కాంగ్రెస్ పాలన ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు .తెలంగాణ రాష్ట్ర డిజిపి తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించవలసిందిగా వేడుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం విజయ్ కుమార్ గౌడ్ కల్వకుర్తి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జంగయ్య సాయి రెడ్డి చిన్న కుమారుడు పాముకుంట మాధవ రెడ్డివారి కుటుంబ సభ్యులు తదితర బి ఆర్ ఎస్ నాయకులు. విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

## పదవ వార్డులో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ..



**జమ్మికుంట, నవంబర్ 24( మన వార్త):** మున్సిపల్ పరిధిలోని పదవ వార్డుల లో తొమ్మిది లక్షల వ్యయంతో రాజ బోస్ ఇంటి నుండి వడ్డే కనుకయ్య ఇంటి వరకు జయ భారతి స్కూల్ నుండి పొనగంటి విజయలక్ష్మి ఇంటి వరకు చేపట్టే సిసి రోడ్డు నిర్మాణం కోసం పదో వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి తో కలిసి మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పదో వార్డులో సిసి రోడ్ల నిర్మాణం పనులు ఇప్పటికే దాదాపు పూర్తి చేసినట్లు మిగిలిన రోడ్లకు 9 లక్షల వ్యయంతో భూమి పూజ చేసినట్లు తెలిపారు. వార్డు అభివృద్ధికి సహకరించిన వార్డు ప్రజలకు మున్సిపల్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి, పొనగంటి మల్లయ్య,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇల్లంతకుంట నవంబర్: 24 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో ఆదివారం రోజున 2005-2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకోవడం జరిగింది. 18 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. చదివిన బడి. పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. మరియు వారి మధ్యలో లేనటువంటి ఆకాల మరణం చెందిన ఉపాధ్యాయులను విద్యార్థులను గుర్తు చేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు. చిట్టి ఆనంద్ రెడ్డి. మహేందర్ రావు. తూముకుంట నరేందర్ రెడ్డి. శ్రీనివాసరెడ్డి. మల్లేశం సార్లను. మరియు అటెండర్ శ్రీనివాస్. విద్యార్థులు అందరు కలిసి ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సత్కరించి. వారి ఆశీస్సులు స్వీకరించారు. సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి.

## చెల్పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్యశిబిరం..



**హుజురాబాద్, నవంబర్24( మన వార్త):** ప్రజల సౌకర్యార్థం ఉపయోగపడే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ సహకారంతో బిగ్ టీవీ,రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని,సమాజంలో మంచిని మానవీయకోణంలో చూడడం ముఖ్యమని లాభార్జన లేకుండా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని,ఇలాంటి వైద్య శిబిరాలు హుజురాబాద్ లో మరిన్ని నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి,నేరేళ్ల మహేందర్ గౌడ్,దేశిని కోఠి,పొనగంటి మల్లయ్య,తిప్పారపు సంపత్,పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట సంపత్,లంకదాసరి లావణ్య,పుష్పలత,రాధ,అరవింద్,తరుణ్,వెంకటేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న ప్రైవేట్ బస్సు...




**శంకరపట్నం: నవంబర్ 24(మనవార్త ప్రతినిధి సంతోష్)** శంకరపట్నం మండలం వంకాయగూడెం అయ్యప్ప కాలనీ వద్ద ఆదివారం తెల్లవారుజామున కారును ప్రైవేట్ బస్సు ఢీకొంది. మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన చింతం సత్యనారాయణ కాటం వెంకటరమణారెడ్డి గొట్టేముక్కుల సుధాకర్ కలిసి వంకాయ గూడెం అయ్యప్ప కాలనీ నుండి అయ్యప్ప దేవాలయానికి కారులో బయలుదేరారు. హుజురాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న ప్రైవేట్ బస్సు వీరి కారును వెనుకనుండి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు వెనుక భాగం నుజ్జు నుజ్జు కాగా కార్లో ప్రయాణిస్తున్న ముగ్గురు అయ్యప్ప భక్తులు క్షేమంగా ఉన్నారు. కాగా ఈ ప్రమాదంలో మూడు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్టు కారు యజమాని,అయ్యప్ప భక్తులు చింతం సత్యనారాయణ కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## టి డబ్ల్యూ జె ఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు



**జమ్మికుంట, నవంబర్ 24( మన వార్త):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి రెడ్డి,బాబురావు ల సమక్షంలో ఆదివారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో సభ్యులందరు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా (కన్వీనర్ ) సౌడమల్ల యోహాన్, కార్యదర్శిగా(కో కన్వినర్) యెబూషి సంపత్ లు నియోజకవర్గ మహాసభలు జరిగే వరకు ఈ కమిటీని కొనసాగిస్తున్నట్లు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కార దిశగా ప్రతి ఒక్క జర్నలిస్టు పనిచేయాలని అన్నారు. సంఘాన్ని బలోపేతం చేయడానికి సభ్యుల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, పంతాటి రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్, అరికెళ్ల భానుచందర్, వల్పిరెడ్డి శ్రీనివాస్, ఖాజా ఖాన్,దయ్యాల సుధాకర్, కొక్కుల శ్రీరాములు, అంబాల శ్రీరామ్, అంబాల రాజు, కందుకూరి రాజు,నాగపురి రాజు, తొడేటి ఎల్ల స్వామి,రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్,వంశీకృష్ణ, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ 60 గజాల వీర హనుమాన్ కాలనీ కి రోడ్డు నిర్మాణానికి హామీ



**మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తాను...**
**-కొలన్ హన్మంత్ రెడ్డి..**

**దుండిగల్, నవంబర్24(మన వార్త ప్రతినిధి రాజు)** దుండిగల్ మున్సిపాలిటీ దుందిగల్ గ్రామం ఆనుకొని ఉన్న 60 గజాల వీర హనుమాన్ కాలనీ వాసులు గత కొని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడుతునం అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కోలన్ హనుమంత్ రెడ్డి పై అధికారులుతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. రోడ్డు నిర్మాణానికి సంబంధిత అధికారులను కాలనీ ప్రాంతానికి వెళ్లి నివేదిక ఇవ్వాల్సిందని ఆదేశించారు. దాశబ్ద కాలం గా అపరిస్కృతంగా ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం లభిస్తుండడం తో వెంచర్ యజమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు బెంబిడి మల్ల రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు మరియు కాలనీ వాసులు కట్టా మహాలక్ష్మి, సాయిరాం, టి. రమేష్, బట్టు విక్రమ్, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎంయు జిల్లా అధ్యక్షుడి సోదరుడి అకాల మరణం సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 24 ( మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ సోదరుడు కురిమెళ్ళ నారాయణ 58 సంవత్సరాలు అకాల మరణం గుండె నొప్పితో మృత్యు వెంటాడినది సదరు వ్యక్తి కొత్తగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం లో 25 సంవత్సరాల పాటు కీలక బాధ్యతల్ని నిర్వర్తించి తన శాసశక్తుల తన కమ్యూనిటీకి సేవ చేసి నారు ఈరోజు కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఈ యొక్క అంతిమయాత్రలో పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదని జన్మించిన ప్రతి మనిషి తన జీవితంలో చేసినటువంటి సేవలు గొప్పవని పునర్ఘార్తించారు అనంతరం సోదరుడైన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అధ్యక్షుడు కురుమళ్ళ శంకర్ని ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని అన్నివేళలా మీకు అండగా మేము ఉంటామని తెలియజేశారు ఈ యొక్క అంతిమ దహన సంస్కారాల్లో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యులు భద్రాద్రికొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పుల రమేష్ టౌన్ ప్రెసిడెంట్ సతీష్ పాల్వంచ మండల అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు నరసింహమరియు తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొదుమూరి సత్యనారాయణ బండి రాజు గౌడ్ భూపతి శ్రీనివాస్ మరియు నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల సదానందం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బనపల్లి కాశయ్య నాయి బ్రాహ్మణ అధికార ప్రతినిధులు పెద్దలు సభ్యులు తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొని నివాళులర్పించారు.


## ఓ కలెక్టర్ సారు ఒక్కసారి మా గోడు పట్టించుకోలేరా..




**శిథిలావస్థలో గురుకుల పాఠశాల భవన్...**
**-భయందోళన లో విద్యార్థులు..**

**జగిత్యాల ,నవంబర్ 24 (మన వార్త ప్రతినిధి సాకేత)** వివరాల్లోకి వెళితే ..నవంబర్ 23 న జగిత్యాల అర్బన్ లో ఉన్నా గురుకుల పాఠశాలను సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్యాల సురేష్, గర్వందుల రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థుల యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు. భోజనాలు బాగున్నాయా? అని సురేష్ అడిగిన ప్రశ్నకు బిత్తర పోయే సమాధానం ఇచ్చారు విద్యార్థులు. సార్ మా గోడు చూడడానికైనా కలెక్టరు సార్ ను ఓసారి రమ్మని చెప్పండి ప్లీజ్ ..?అనీ దీనంగా వేడుకో సాగారు. ఎందుకు నాన్న?? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ?అనీ సురేష్ అడిగిన ప్రశ్నకు .ఒకే రూములో తినడం, వంట చేయడం, అందులోనే చదువుకోవడం పడుకోవడం రోజు మా దినచర్యగా సాగుతుందని ఈ కారణంగా గది ఎప్పుడు చెత్త చెదారంతో నిండి వుంటుంది .చీకటైతే చాలు పాములు ,తేల్లు వస్తున్నాయని ,ఒకపక్క ఈ బిల్డింగ్ కూలుతుందేమోనని భయం .మరో పక్క పురుగు బూసి తో భయాందోళన చెందుతున్నాం "అనీ విద్యార్థులు ఆవేదన వెలిబుచ్చారు .అక్కడే విధుల్లో ఉన్నా టీచర్ గారిని ఇంత దుర్భర పరిస్థితులు ఎందుకొచ్చింది అనీ సురేష్ అడుగగా టీచర్ కూడా భయపడుతూనే ఇలా సమాధానం ఇచ్చింది "సార్ రెండు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం కొత్త గురుకుల భవనం కేటాయించిందని ఇక రేపో , మాపో కొత్త భవనంలోకి మారుస్తాం అనీ అధికారులు" చెప్పారని వివరించారు. కానీ సిపిఐ నాయకులు వారి బాధను వివరిస్తూ.. "అధికారులు కాలయాపన చేస్తూ ఇచ్చిన హామీలన్నీ నేటికీ అవి కాగితాల కు మాత్రమే పరిమితం అయ్యాయి .ఇంత ఇరుకుటంలో టీచర్ల కే చదువు చెప్పడం ఇబ్బందిగా ఉంటుందని ఇక పిల్లల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని వాపోయారు. ఒక పక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు స్కూల్ భవనాలు (కంప్లెక్స్ లు) కట్టిస్తున్నామని నిధులు కూడా కేటాయించామని అనీ గొప్పలు చెప్పుతుందని ,ముందుగా ఉన్న భవనాల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. నాటి %దీ=వా% ప్రభుత్వం కూడా కేజీ %శీ% ఫిజీ ఉచిత నిర్భంద విద్య అనీ హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఆ హామీని గాలికి వదిలేసిందని దానికి తగిన ప్రతిఫలం కూడా చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తక్షణమే గురుకుల పాఠశాల పునరుద్ధరించకుంటే ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చి విద్యార్థుల మౌలిక సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్యాల సురేష్ గర్వందుల రమేష్ హెచ్చరించారు.

## కరీంనగర్ లోని పూలే మైదానంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి



**-కేంద్ర మంత్రి కి వినతి...**

**కరీంనగర్, నవంబర్ 24( మన వార్త):** కరీంనగర్ లోని జ్యోతిబా పూలే మైదానంలో జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మరియు యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రితో మాట్లాడుతూ అప్పటి ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ లోని సర్కస్ మైదానాన్ని సుందరీకరించి జ్యోతిబా పూలే మైదానంగా నామకరణం చేసినారు. ఆ మైదానంలో జ్యోతిబా పూలే పుణ్య దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయిస్తానని మాట ఇచ్చారు, కానీ వారి పదవీ కాలం ముగిసి పోయి మీరు ఎంపీగా ప్రస్తుతం మంత్రిగా ఉన్నారు. ఇప్పటికైనా మీరు చొరువ చూపి ఆ పుణ్య దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కరీంనగర్ పట్టణంలో అన్ని బీసీ కులాలకు ఒకే వేదికలాగా బీసీ సంక్షేమ భవన్ కు భూమి కేటాంచి నిర్మాణం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు కాసరాజు, కొట్టే శివ తోపాటు బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ గొట్టె భూపతిసతీమణి శాంత ఇకలేరు



**వేములవాడ నవంబర్ 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** త్రినేత్రం, కరీంనగర్ :లోకసభ మాజీ సభ్యుడు గొట్టెభూపతి సతీమణిగొట్టె శాంత (76) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. భూపతి పెద్దపల్లి లోకసభసభ్యునిగా పనిచేయగా,వీరి పెద్ద కుమారుడు సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్నారు.మరో కుమారుడు సుమన్ బాబుకరీంనగర్ లో న్యాయవాద వృత్తిలో ఉన్నారు.శాంత మృతి పట్ల పలువురు రాజకీయ నేతలు సంతాపం ప్రకటించారు.సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లికిచెందిన భూపతి కుటుంబం కొన్నేళ్లుగా కరీంనగర్లో నివాసం ఉంటున్నారు.

## కస్తూరిబా హాస్టల్ యాజమాన్యంపై కేసు నమోదు..

**జమ్మికుంట, నవంబర్ 24( మన వార్త):**
కస్తూరిబా హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల తన కూతురు మృతి చెందిందని మృతురాలి తండ్రి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వరంగటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం కేశవాపూర్ కు చెందిన వనపాకల రవి కేశవాపూర్ అతని కూతురు నిత్యశ్రీ (15 ) పదవ తరగతి కస్తూరిబా స్కూల్లో చదువుతున్నదని అక్కడి హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల తన కూతురు నిత్య శ్రీ మరణించిందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


## వేములవాడ శాసనసభ్యులని కలసిన మైనార్టీ గురుకుల రాష్ట్ర నాయకులు ...



**వేములవాడ నవంబర్ 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హార్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని కలిసిన తెలంగాణ మైనార్టీ గురుకుల కార్యవర్గం. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల 317 జీవో త్వరత గతిన నిర్ణయం నిర్ణయం తీసుకుని ఈ జీవో వల్ల నష్టపోతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకి న్యాయం చేయాల్సిందిగా విన్నవించారు. ఇప్పటికే సబ్ కమిటీ నివేదిక అందించింది. కావున ప్రభుత్వం త్వరలో సమస్య పరిష్కరించవలసిందిగా కోరడమైనది.. దీనితో పాటుగా రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో పాఠశాలల సమయం వల్ల అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు సతమతమవుతుండడంతో పాఠశాలల సమయం ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల 30 నిమిషాల వరకు పాత టైం టేబుల్ ని కొనసాగించవలసిందిగా కోరడం జరిగింది. విద్యార్థులు సాయంత్రం వేళల్లో ఈ టైం టేబుల్ వల్ల చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించడం జరిగింది.. పై విషయాలపై ప్రభుత్వ విప్ గారు స్పందిస్తూ ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ మైనార్టీ గురుకుల అధ్యక్షుడు మాలోతు శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పోతు సతీష్, కోశాధికారి వట్టిమల్ల పూర్ణచందర్.తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్-శ్రీలీల మాస్ జాతర

# బాక్సాఫీస్ బద్దలే..!!



**మనవార్త** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తోన్న ప్రెస్టీజియస్ మూవీ 'పుష్ప-2' సినీ యావత్తు మొత్తం కూడా ఎంతో అతృతుగా ఎదురు చూస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ మరోసారి బాక్సాఫీస్ దగ్గర తన మ్యాజిక్ చూపించడానికి రెడీ అవుతున్నాడు.రికార్డులను బద్దలు కొట్టడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. దానికి తగ్గట్టుగానే ఈ చిత్ర ట్రైలర్ కట్ కూడా ఉండటంతో ఈ మూవీ కోసం నేషన్‌వైడ్‌గా అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు.దీంతో 'పుష్ప-2'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఈ సినిమా కోసం నార్త్ ఆడియెన్స్ ఎంతో అతృతుగా ఎదురు చూస్తున్నారు. పుష్ప మొదటి భాగంలో సమంత ఐటం సాంగ్ సంగతి తెలిసిందే. "ఊ అంటావా మామ" అంటూ సమంత చేసిన రచ్చ అంత ఇంత కాదు. దీంతో రెండో పార్ట్‌లో ఇలాంటి ఐటం సాంగ్‌నే సుకుమార్ ప్లాన్ చేశారు 'పుష్ప-2' స్పెషల్ సాంగ్‌లో టాలీవుడ్ డ్యాన్స్ క్వీన్ శ్రీలీలను తీసుకున్నారు. ఇప్పుడున్న హీరోయిన్లలో శ్రీలీల ఒక్కరే డ్యాన్స్ అదరకొడుతోంది. దీంతో చిత్ర యూనిట్ శ్రీలీల వైపే మొగ్గు చూపించారు.తాజాగా ఈ పాటను విడుదల చేశారు. 'కిస్ కిసిక్కా' అంటూ సాగే ఈ పాటలో అల్లు అర్జున్‌తో కలిసి శ్రీలీల దుమ్ములేపింది. ఇద్దరూ పోటీ పడి డ్యాన్స్ వేసినట్టు ఈ వీడియో సాంగ్ చూస్తే అర్థం అవుతోంది. ఇక అల్లు అర్జున్-శ్రీలీల ఈ పాటకు మాస్ స్టెప్పులతో అదరగొట్టారు. ఈ పాటకు థియేటర్ల దగ్గర మాస్ జాతర జరగడం పక్కా అని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. "ఊ అంటావా మామ" పాటకు మించిపోయే రేంజ్‌లో 'కిస్ కిసిక్కా' సాంగ్ ఉంది. ఈ పాటతో దేవి శ్రీ ప్రసాద్ మరోసారి తన మ్యూజిక్‌లోని మ్యాజిక్ ఏంటో నిరూపించారు. పాట క్యాచీగా ఉండటంతో , బన్నీ హిట్ సాంగ్స్ లిస్ట్‌లో 'కిస్ కిసిక్కా' ఉండటం పక్కా అని చెప్పవచ్చు. ఇక ఈ సినిమా డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో డోర్ లాక్ ఉన్న ఇండ్ల వారికి మళ్ళీ అవకాశం కల్పించాలి



**-నమోదైన సంఖ్య మొత్తంను విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)కుల సంఖ్యగా పరిగణించాలి...**
**-పోలాన నరేందర్,మాజీ అధ్యక్షులు.తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం...**
**వేములవాడ నవంబర్ 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో ,సర్వే చేయు అధికారులు ఇండ్లకు వచ్చిన సమయంలో డోర్ లాక్ ఉండడం వలన వారి వివరాలు సర్వేలో నమోదు కాలేదు.డోర్ లాక్ వలన కొన్ని కుటుంబాలు సర్వే నమోదులో తప్పినట్లు తెలుస్తుంది.ఇప్పటి వరకు సర్వేలో నమోదు అయిన వారి వివరాలను అన్ లైన్ చేయడానికి కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కూడ ఇచ్చినట్లు తెలుస్తోంది.కనుక త్వరగా డోర్ లాక్ వలన తప్పిన కుటుంబ వివరాలను సర్వేలో చేర్చుటకు ప్రత్యేకించి మరొక మారు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించుటకై ఏదేని కార్యాలయంలో గాని లేక ఏదేని ప్రాంతం లో గాని ఒక కౌంటర్ ను ఏర్పాటు చేస్తే,సమగ్ర సర్వేలో మళ్ళీ నమోదు చేసుకునే అవకాశం ఉండునని ,లేనిచో కొన్ని కుటుంబాలు వారి వివరాలను సమగ్ర సర్వేలో నమోదు చేసుకునే అవకాశం కోల్పోతారని తెలియజేస్తూ,ప్రత్యేక కౌంటర్ ఒకటి ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.జిల్లాల వారీగా బీసీ కమిషన్ పక్షాన నిర్వహించిన సమావేశాలలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి రాజకీయాలకు అతీతంగా వివిధ బీసీ కులసంఘాలు ఇచ్చిన వినతి పత్రాలలను పరిశీలనచేసి,వాటి పరిష్కారం చేయగలరని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటా కుటుంబ సభ్యుల కులగణన సమగ్ర సర్వే పారదర్శకంగా జరగాలని బీసీ కులాలు రాజకీయాలకు అతీతంగా కోరుకుంటున్నారు.ఎందుకంటే సమగ్ర సర్వేలో తేలిన బీసీ జనాభా పైననే బీసీ రిజర్వేషన్ల నిర్ణయం జరుగును.చివరగా ప్రభుత్వాన్ని కోరునది ఏమనగా,సర్వేలో తప్పి పోయిన కుటుంబాల సమాచారాన్ని మళ్ళీ సేకరించాలి,సేకరించిన సమాచారాన్ని భద్రపరచాలి,బీసీ కమిషన్ కు బీసీ సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కారం చేయాలి,బీసీ జనాభా ప్రకారం రానున్న అన్ని ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని,అలాగే విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులానికి బదులుగా, విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కుల వృత్తులు అయిన ఇనుము,కర్ర,ఇత్తడి,రాతి,వెండిబిబంగారు వృత్తులను చూపిన 5 కాలాలలో నమోదైన వారందరినీ విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులంగా గుర్తించి అట్టి సంఖ్యను విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులం గా తీసుకోవాలని ప్రత్యేకించి ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక వేములవాడ మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పిట్టల వెంకటేష్



**వేములవాడ నవంబర్ 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ డిసెంబర్ 07వ తేదీ నుండి 09వ తేదీ వరకు హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలకు రాజన్న సిరిసిల్ల నుండి జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు వేములవాడ ఉమ్మడి మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పిట్టల వెంకటేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నవంబర్ 27వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జట్ల ఎంపిక జరగనున్నట్లు తెలిపారు. అందుకోసం స్త్రీలు 75 కిలోల లోపు ఉండాలని, పురుషులు బరువు 85 కిలోల లోపు ఉండాలన్నారు.ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకురావాలని అన్నారు. ఎంపికైయిన వారు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనవరచి రాజన్న సిరిసిల్ల జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. పోటీలలో జట్ల పేర్లు నమోదు చేసుకునే వారు 9440337004, 6309400105 సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు రాములు, చొప్పరి మల్లేశం మల్లారెడ్డి, కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అబద్దపు ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డబుల్ పి హెచ్ డి ఇవ్వొచ్చు.



**-అరు గ్యారంటీ పేరుతో మోసం...**
**-సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు...**
**హుజూరాబాద్, నవంబర్ 24( మన వార్త ప్రతినిధి):** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ఆదివారం హుజురాబాద్ లో పర్యటించారు. హరీష్ రావు కు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. హరీష్ రావు హైదారాబాద్ నుండి వినవంక కు చేరుకొని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలసి అల్పాహారం చేసి నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు.అనంతరంహుజురాబాద్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో హరీష్ రావు మాట్లాడారు .చాలా రోజుల తర్వాత హుజూరాబాద్ జర్నలిస్టులతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అబద్ధాలు ప్రచారం చేయడంలో డబుల్ పి హెచ్ డి ఇవ్వొచ్చున్నారు.పట్టపగలు గోబెల్స్ ప్రచారం చేస్తుంటాడు. కర్ణాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో మోసం చేశారు.మహారాష్ట్రలోనూ గ్యారెంటీ పెరితో మోసం చేయబోయారు కానీ మహారాష్ట్రలో గ్యారంటీ పాచికలు పనిచేయలేదు అని ఎద్దేవ చేశారు.అక్కడకు వెళ్లి మహిళలకు మూడు వేలు, రైతులకు రుణమాఫీ చేస్తాం అన్నారు.సిఎం, మంత్రులు వెళ్లి ప్రచారం చేసారు. వీరిని చూసి తెలంగాణలో చేసిన మోసం గుర్తించారు. గ్రహించారు. బుద్ధి చెప్పారు.నూటొక్క దేవుళ్ళ మీద ఓట్లు పెట్టి మోసం చేసారని అన్నారు.మహిళలకు 2500, ఫించన్, భరోసా బోనస్, తులం బంగారం ఇవ్వలేదు,మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.రేవంత్, కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని చెప్పారు.పచ్చటి పొలాలను తొండలు గుడ్లు పెట్టే జాగ అంటున్నావు,అబద్ధాలు మాట్లాడటంలో డాక్టరేట్ యూనివర్సిటీ ఉంటే మొదటిది నీకే ఇవ్వాలని ఎద్దేవ చేశారు.కాళేశ్వరం కూలీ పోతే 20 టీ ఎం సీ ఎట్లా తీసుకు పోతా అంటున్నావు,మరి, ఇప్పుడేమో అదే కాళేశ్వరం భాగమైన కొండపోచమ్మ, మల్లన్న సాగర్ల నుండి హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల తాగునీటిని మిషన్ భగీరథ నల్లాల ద్వారా ఇవ్వాలని ఎలా ప్రణాళిక చేస్తున్నారని ప్రశ్నించారు.ప్రాజెక్టులు విఫలమయ్యాయన్న మాటలు అబద్ధమని, కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులు ప్రజలకు మేలు చేశాయని స్పష్టం అయిందన్నారు.అసలు, కాళేశ్వరం ప్రాజెక్టు లేదని, అది కుప్పకూలిందని, లక్ష కోట్ల అవినీతి అని అబద్ధపు ప్రచారం చేసి మీరు సాధించింది ఏంటంటే కుప్పకూలిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను మీ మంత్రి మల్లన్న సాగర్ నుండి, రంగనాయక సాగర్ నుండి పంట పొలాలకు విడుదల చేసారు.మరో మంత్రి దేశ రాజధాని ఢిల్లీలో వ్యవసాయ సదస్సులో తెలంగాణ గత పది సంవత్సరాల్లో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగిందని చెబుతున్నారు.

## అమరన్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్! అరోజు నుంచే శివ కార్తికేయన్, సాయి పల్లవిల సినిమా స్ట్రీమింగ్



**మనవార్త** శివకార్తికేయన్, సాయి పల్లవి జంటగా నటించిన అమరన్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తోంది. మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ తెరకెక్కింది.దీపావళి కానుకగా అక్టోబర్ 31న అమరన్ విడుదలైంది ఈ చూసిన ప్రేక్షకుల తో పాటు సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు.అమరన్ లో మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో శివ కార్తికేయన్ అద్భుతంగా నటించాడు. ఈ పాత్ర కోసం తన లుక్ ను పూర్తిగా మార్చుకున్నాడీ స్టార్ హీరో. ఇక వరదరాజన్ భార్య రెబెక్కా పాత్రలో సాయి పల్లవి అభినయం నెక్స్ట్ లెవెల్ అని చెప్పుకోవచ్చు. రాజ్‌కుమార్ పెరియస్వామి తెరకెక్కించిన 'అమరన్' ను కమల్ హాసన్ నిర్మించడం విశేషం. రాహుల్ బోస్, భువన్ అరోరా, శ్యామ్ ప్రసాద్ వంటి ఆర్టిస్టులు ఈ లో నటించారు. కాగా ఇప్పటికే అమరన్ రూ. 300 కోట్లకు పైగా వసూళు రాబట్టింది. చెన్నైతో పాటు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల అమరన్ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ పై అన్ని వర్గాల ప్రేక్షకులు సానుకూలంగా స్పందించడం చిత్ర బృందానికి ప్లస్ అయింది. శివకార్తికేయన్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రం అమరన్. ఈ లో ఎమోషన్, యాక్షన్ హైలైట్‌గా నిలిచాయి. కశ్మీర్‌లో విధులు నిర్వహిస్తున్న సైనికుల చుట్టూ ఈ కథ నడుస్తుంది.ఇప్పటికీ థియేటర్లలో మంచి రెస్పాన్స్ అందుకున్న అమరన్ మరికొన్ని రోజుల్లోనే ఓటీటీలోకి రానుందని ప్రచారం జరుగుతోంది. ఈ %ాు% హక్కులను ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. డిసెంబర్ 5 లేదా 10 నుంచి %ాు%లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో థియేటర్లలో మంచి వసూళ్లు రాబడుతుండటంతో %ాు% విడుదల మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని కూడా టాక్ నడుస్తోంది. థియేటర్ యాజమాన్యాల నుంచి కూడా ఓటీటీ విడుదల వాయిదా వేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. త్వరలోనే దీనిపై ఒక క్లారిటీ రానుంది.